# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 05 మే, 2026 | పేజీలు :06


## ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.


# దోపిడీ ఘటనను రాజకీయం చేయడం తగదు

### కాంగ్రెస్ కరీంనగర్ నియోజక వర్గ ఇన్‌చార్జీ వెలిచాల రాజేందర్ రావు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ దోపిడీ కాల్పుల ఘటన పై బీఆర్ఎస్ బిజెపి నాయకులు రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కేంద్రం మంత్రి బండి సంజయ్, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకరు పాడి కౌశిక్ రెడ్డి ఆపత్కాలంలో బాధితులకు అండగా నిల్వాల్సింది పోయి ప్రజల్లో అభద్రత భావం నెలకొనేలా రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయం చేయడం బిఆర్ఎస్ బిజెపి నేతలకు అలవాటుగా మారిందని పేర్కొన్నారు. పీఎంజే జువెలర్స్ లో కాల్పుల ఘటనలో గాయపడి కరీంనగర్ లోని వెంకటాద్రి, రెనే అపోలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా కాల్పుల ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జ్యోతి నగర్ లోని పీఎంజే జ్యువెలర్స్ ను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఘటన ఏవిధంగా జరిగింది అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గాయపడ్డ బాధితుల ఆసుపత్రి ఖర్చులు తాను భరిస్తానని వారి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వారి ఇంటికి వెళ్లి మరోసారి పరామర్శిస్తానని రాజేందర్ పేర్కొన్నారు. కరీంనగర్లో వ్యాపారులు ఎలాంటి భయాందోళన చెందవద్దని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఇలాంటి వ్యవహారాలపై ఉక్కు పాదం మోపుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా బాగా ఉన్నాయని కరీంనగర్ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని రాజేందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న గుమ్మడి రాజకుమార్ ఆకుల నందిని ఉదయ్, భాస్కర్ నాయక్ కాంతాల జగన్ రెడ్డి, ఇక్రమ్ సికిందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గంట కళ్యాణి రావణ్ నాయక్, వేముల శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, జిల్లోజి శ్రీనివాస్, దుగ్గు మహేందర్, ఆటేపు వేణు, పోరండ్ల రమేష్, కాసారపు కిరణ్ గండి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి




### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం బండారిగుంట గ్రామానికి చెందిన సుధాకర్ రవీందర్,శోభన్ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 556 లోని ఎకరం 22 గుంటల భూమి ఉందని దీనిని కొందరు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నారని దీనిని పరిశీలించి ఆ పట్టా రద్దు చేసి మా పేరును విరాసిత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎం రాఘవరెడ్డి తనకు అన్నం పెట్టకుండా పోషణకు వేధిస్తున్న ఇద్దరు కుమారులు కోడలి పై చర్య తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిగా రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి పట్టణానికి చెందిన జి సుమలత తనకు జీవనోపాధి కింద ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి


### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట గ్రామంలో 10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసి అనంతరం గ్రామానికి చెందిన పోతు మానస సాగర్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి చీరను కానుకగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ వివిధ రంగాల్లో మహిళా భాగస్వామ్యం కల్పిస్తూ ప్రోత్సహిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల జిల్లాలో ఐదు కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ముఖ్య మంత్రి యువతకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ను 6 కోట్లతో జగిత్యాలలో నిర్మించడం జరిగిందని, యువత ఉపాధి కోసం వృత్తి విద్యారంగాల్లో అవకాశాలు ఉంటాయని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ అయిందని మహిళలకు నూతన వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయని వారన్నారు. ధాన్యం తరలింపులో కేంద్రం లారీలకు జిపిఎస్ పెట్టడం వల్ల రైస్ మిల్లలకు వచ్చేది కొంత ఆలస్యం అయిందని జిపిఎస్ నిబంధన సడలించగా వేగంగా ధాన్యం తరలింపు జరుగుతుంది అని ఆయన అన్నారు. ధాన్యం తరలింపు కొంత ఆలస్యం అయినా రైతులు ప్రకృతి వైపరీత్యాలు దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, అర్బన్ ఎంపిడిఓ విజయ లక్ష్మి, ఎమ్మార్వో రామ్మోహన్, ఎంపీఓ వాసవి, సర్పంచ్ దావా తిరుపతి,ఉప సర్పంచ్ స్వతంత్ర మహేష్, మాజీ ఎంపీపీ ములసపు లక్ష్మి మహేష్, మాజీ ఎఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, మాజీ మోతే ఎంపిటిసి రోక్కంరాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్, ఎఈ విజయ్, ఎపిఎం రాజు,వార్డు సభ్యులు రౌతు గంగాధర్, నాయకులు లైశెట్టి శేఖర్, శరత్ రావు, బోగా సత్తయ్య, రమేష్ , చందు, సద్దాం హుస్సేన్, వినయ్, వార్డు సభ్యులు, అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## ఎస్‌సి కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు ఇంటర్వ్యూలు నిర్వహణ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ చిప్ప గణేష్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన 22 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 2 వీలర్ యూనిట్‌కు 12 మంది, మిల్చ్ అనిమల్స్ యూనిట్‌కు ముగ్గురు, 3 వీలర్ యూనిట్‌కు ఏడుగురు ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరు పేదలకు వరం సిఎం సహాయనిధి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ప్రజా క్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్ తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం మండల కేంద్రానికి చెందిన ఓద్దె రాజు, పడాల సురేష్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లూరి సాగర్, బైండ్ల శ్రీకాంత్, కల్లెం శ్రీను, నవీన్, మల్లేష్, రణధీర్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు, మండలంలోని గోధుర్, వర్షకొండ, వేములకుర్తి రైతు వేదికల్లో రైతు అవగాహన కార్యక్రమాలను సోమవారం వ్యవసాయ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల ఏ డి ఏ రమేష్ నేల ఆరోగ్యం యాజమాన్యం, సాయిల్ హెల్త్ కార్డ్, మట్టి నమూనా సేకరణ, జీవన ఎరువులు,నానో యూరియా,నానో డి ఏ పి వినియోగంపై వివరించారు. మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సన్న రకాల సాగు,16 రకాల పోషకాలు, యూరియా బుకింగ్,పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్‌లు బద్దం గోపి, ఫోన్ కంటి చిన్న వెంకట్, బండి రాజేష్,తరి రామానుజం, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు నాంపల్లి రమేష్, రాపెల్లి మహేష్, ఓంకార్ లక్ష్మ న్, బర్మా మల్లయ్య, డైరెక్టర్ దామెర శ్రీనివాస్,ఏ ఈ వో లు వినోద్, సాగర్, సాయికృప,రవళిక,హెచ్ ఈ ఓ శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

## మిల్లర్ల దోపిడినీ అరికట్టాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఏ గ్రేడ్ వరి ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద దిగుమతి చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం రోజున రామడుగు మండలంలోని రామడుగు, చిప్పకుర్తి, రామచంద్రాపూర్ వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లో జరుగుతున్న దోపిడీపై ఫోన్ ద్వారా జిల్లా అధికారులకు సమస్యలను విన్నవించారు. రైతుల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు సెంటర్లు ప్రారంభిస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై అన్నదాతను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. 20 రోజులుగా సెంటర్లలోనే అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారన్నారు. రైతులు కష్టపడి పండించిన నాణ్యమైన ఏ గ్రేడ్ వడ్లను కూడా మిల్లర్లు కావాలనే కామన్ గ్రేట్ గా చూపిస్తూ దిగుమతి చేసుకుంటున్నారని మండిపడ్డారు. దీంతో క్వింటాల్కు 20 రూపాయలు రైతులు నష్టపోతున్నారని అన్నారు. రైస్ మిల్లర్ల లాభాల కోసం అన్నదాతలను నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్, మండల నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, రైతులు నర్సయ్య,బుర్ర తిరుపతి గౌడ్,మల్లేశం,జిట్టా మల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో సెన్సెస్ పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న సెన్సెస్ నమోదు కార్యక్రమానికి ట్రైనర్ లకు శిక్షణ చివరి రోజు కావడంతో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ గణాంక అధికారి కిషన్ రావు సోమవారం శిక్షణ తీసుకుంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సెన్సెస్ వివరాలలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని నింపాలని, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం పూర్తవుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు ఈ సర్వే పూర్తి చేసి అందించాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక ల సహకారంతో ఈ సర్వే విజయవంతం చేయాలన్నారు. ఈ సర్వే ఎటువంటి సందేహాలు వచ్చిన నివృత్తి చేసుకొని, మొత్తం అంశాలను నమోదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రైనర్లు, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను నమ్మకండి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నుండి శ్రీరాములపల్లి, మడిపల్లి కి వెళ్లే మూడు దారులలో ఆదివారం అర్ధరాత్రి భూత వైద్యులచే స్టార్ ఆకారంలో ముగ్గు పోసి పసుపు కుంకుమ, నిమ్మకాయలు, న్యూస్ పేపర్ తో మనిషి ఆకారంలో తయారు చేసిన బొమ్మ, ఒక రూపాయి బిళ్ళ, ముగ్గు పోసి పూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతంలో నుండి వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురై ఘటన స్థలం చూసి భయంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికు లసమాచారం అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అశాస్త్రీయమైన పద్ధతులను అవలంబిస్తూ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలకు గురైన పేద, మధ్యతరగతి వారు భూత వైద్యులను ఆశ్రయించి వారికి వేలాది రూపాయల డబ్బులు చెల్లించి ఇలాంటి చేతబడులు కూడళ్ల వద్ద దింపి పోయడాలు చేయడం అజ్ఞానమని అన్నారు. ఆర్థిక పరిస్థితులు బాగు లేకుంటే కష్టించి పనిచేస్తే డబ్బులు వస్తాయని, అనారోగ్యానికి గురైతే శాస్త్రీయ పద్ధతులలో హాస్పిటల్స్ కెళ్ళి డాక్టర్లకు చూపించుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి ఆశా)యమైన మూఢనమ్మకాలకు ప్రజలు భయపడకూడదని నిర్భయంగా బ్రతికే విధంగా జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పేపర్ తో తయారు చేసిన బొమ్మను కాల్చి, కట్ చేసిన నిమ్మకాయలను అక్కడినుండి తీసివేసి, ముగ్గు, పసుపు కుంకుమ చల్లిన ఆనవాళ్లను నీటితో శుభ్రం చేశారు.

## జమ్మికుంటలో బిజెపి శ్రేణుల సంబురాలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ అస్సాం రాష్ట్రంలో మూడు సార్లు, పుదుచ్చేరి లో రెండవ సారి అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుని, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా బిజెపి పార్టీ రెండు వందల సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న సందర్భంగా ఐదు రాష్ట్రాల్లో బీజేపీ కి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకొటి గణేష్, ఆడువాల శ్రీధర్, రాజేష్ ఠాకుర్, నిరూపరాణి, కేస స్వరూప, గుర్రం పరుశురాం, రాకేష్ ఠాకూర్, ఆకుల తిరుపతి, పోచయ్య, రాయబారపు సురేష్, కొండ్లే నగేష్, గంగాభవాని, ఇటుకాల స్వరూప, శ్రీవర్తి ప్రవీణ్, కనుమల్ల లక్ష్మి , సులోచన, యాంసాని సమ్మయ్య, ఎదులాపురం అశోక్, పంజాల అనిల్, అప్పాల రవిందర్, పోడేటి అనిల్, వెంకట్రాజం, ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** మండలంలోని చీకోడ్ గ్రామంలో ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీవో లచ్చలు సర్పంచ్ ఆంజనేయులు తో పరిశీలించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉదయం త్వరగా పనులు ప్రారంభించి కూలీలు ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే ఉపాధి పనులు ముగించాలని కూలీల సూచించారు. త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కార్యదర్శికి తెలిపారు. సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీల కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంజిత్, వార్డు మెంబర్లు, బాధ నరేష్, కార్యదర్శి బాల కృష్ణ, ఊరడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకంటే ప్రజలే ముఖ్యం

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని, పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు.పేదల గృహప్రవేశంలో ఎమ్మెల్యే ఆత్మీయత :గ్రామానికి చెందిన తిరుమల గంగవ్వవెంకటేశం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి సామాన్య కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేసిన ఆయన, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ప్రారంభించడమే కాకుండా, ఆడపడుచుకు తోడబుట్టిన వాడిలా ఆ కుటుంబానికి చీరను కానుకగా అందించి తన ఆత్మీయతను చాటుకున్నారు.మృతుని కుటుంబానికి కొండంత అండ : అనంతరం గ్రామానికి చెందిన గంగాధరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు:ఈ పర్యటనలో సర్పంచ్ సత్తెమ్మ , ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రమేష్ దోసారపు శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు నారపాక రమేష్ పాల్గొన్నారు. అలాగే సర్పంచ్ లు హరీష్, రంగాసాగర్ సాగర్, సృజన సుషీన్, శ్రీలత రాజ్ కుమార్, తిరుపతితో పాటు గ్రామ నాయకులు సంతోష్, పూర్ణ చందర్ సురేందర్, తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# దళారీల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

## 11న జిల్లా స్థాయి ఆందోళనలు జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లల బాలకృష్ణ




**ప్రజాపక్షం/జగిత్యాల :** వ్యవసాయంలో రైతులు అరుగలం కష్టపడి పండించిన మామిడి, మొక్కజొన్న, వరి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లల బాలకృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల పట్టణంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో సిపిఐ(ఎం) జిల్లా ముఖ్య బాధ్యుల సమావేశం నాయిని శారద అధ్యక్షతన నిర్వహించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ మార్కెట్లో తరుగు పేరుతో దళారులు రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు మార్కెట్లో పంటలు తీసుకొచ్చిన ఇంకా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక ఇబ్బందులు పడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో మామిడి కాయ రాలిపోయి రైతు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు ఆదుకోవాలని కోరారు.రైతులకు కనీస మద్దతూ ధర ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు, లేని పక్షంలో జగిత్యాల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నిర్ణయం మేరకు మే 11వ తేదీ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతు ఆందోళన కార్యక్రమానికి చేపడుతున్నామన్నారు.మే 11న జిల్లా వ్యాప్తంగా రైతుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ రైతాంగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాయిని శారదా,ఇందూరి సులోచన, భూతం సారంగపాణి మల్యాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ముత్తారం :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని మండలానికి సి.ఆర్.ఆర్ కింద రూ.3.30 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా, అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దళితవాడల అభివృద్ధికి, దళితుల ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగుపై రైతులకు శాస్త్రీయ అవగాహన

**ప్రజాపక్షం / హాజీపూర్:** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం మండలంలోని కర్ణామామిడి, గుడిపేట, ముల్కల్ల రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎడిఎ మామిడి కృష్ణ పాల్గొని రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని, సాయిల్ హెల్త్ కార్డ్ ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను అందించాలని సూచించారు. సమతుల మోతాదులో సూక్ష్మ పోషకాలను వినియోగించాలని కోరారు. ప్రభుత్వం సూచించిన సన్నరకం వరి ధాన్యాన్ని సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, సేంద్రియ సాగు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

**ప్రజాపక్షం / వాంకిడి:** మండలంలోని బంబార గ్రామ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ బెండారే కృష్ణాజి పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గం ధర్మయ్యతో కలిసి తేలివాడ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన సర్పంచ్ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. పనుల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడి సంతోష్, కార్యదర్శి దుర్గం ధర్మయ్య, వార్డు సభ్యులు లోబడే ఉమేష్, డొకే బండు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం

### బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణ నేడు నేరాల్లో బీహార్‌తో పోటీపడే స్థితికి చేరుకుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల పీఎంజే జ్యువెలరీలో పట్టపగలు జరిగిన సాయుధ దోపిడీ ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో గాయపడి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, పట్టపగలు ఐదుగురు దుండగులు తుపాకులతో తిరుగుతుంటే పోలీసు యంత్రాంగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కోట్ల విలువైన నగలు దోచుకుని 32 గంటలు గడుస్తున్నా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. హోంశాఖ ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉన్నా శాంతిభద్రతలు గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ శివారులోని చందానగర్, కోఠి ఏటీఎంలో జరిగిన దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. కేసీఆర్ హయాంలో పోలీసు వ్యవస్థను ఆధునీకరించి, అత్యాధునిక వాహనాలు, ఇంటర్‌సెప్టర్లను ఏర్పాటు చేసి నేరగాళ్లకు వణుకు పుట్టించామని గుర్తుచేశారు. గంగుల కమలాకర్ హయాంలో కరీంనగర్‌ను సేఫ్ సిటీ గా మార్చి వెయ్యికి పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుత ప్రభుత్వంలో సామాన్యుడికి రక్షణ కరువైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, నారదాసు లక్ష్మణరావు, జీవి రామకృష్ణ రావు, చల్ల హరిశంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతోనే సాగులో లాభాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా రైతు వారోత్సవం కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదికతో పాటు ఇబ్రహీం నగర్ ,రాఘవపట్నం,చందోలి,వెనుగుమట్ల గ్రామాల్లోని రైతు వేదికలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని రసాయన సేంద్రీయ జీవన ఎరువులను సమతుల్యంగా వినియోగించుకోవాలని సూచించారు .రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడి నేలను నిస్సారం చేయవద్దని శాస్త్రీయ పద్ధతిలో భూమి స్వభావాన్ని తెలుసుకొని సాగు చేయడం ద్వారానే అధిక దిగుబడును సాధ్యమని స్పష్టం చేశారు .రైతన్నల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తోందని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .అనంతరం,వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా అవసరమైన మేరకే ఎరువులు వాడటం వల్ల తద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు .ప్రభుత్వం సూచించిన సన్న వరి రకాలు మాత్రమే రైతులు వేయాలని కోరారు .బిపిటి 5 5204,ఆర్ ఎన్ టి 15048,కే ఎన్ ఎం 6138,జె జి ఎల్ 1798, జైశ్రీరామ్ ,హెచ్ ఎంటి సోన రకాలను సాగు చేయాలన్నారు.రైతులు తప్పనిసరి పంట మార్పిడి చేయాలని పప్పు ధాన్యాలు వాణిజ్య పంటలు సాగు చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ , సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ,ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి ,వ్యవసాయ అధికారి కరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు అశ్విని, గంగాధర్ నాయక్, ఫిర్దోస్ , సంధ్య, అనూష గ్రామాల సర్పంచ్‌లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు .

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఒక కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం మానవత్వాన్ని చాటుకుంది. మానవ సేవే మాధవ సేవ అనే సంకల్పంతో కుటుంబ సభ్యులందరూ కలిసి వృద్ధులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఏక్తా సంఘం సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏక్తా సంఘం అధ్యక్షుడు షేక్ ముజాహిద్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమానికి వచ్చి ఇక్కడి వారితో సమయాన్ని గడుపుతూ అన్నదాన కార్యక్రమం చేపట్టడం గర్వకారణమని కొనియాడారు. నిర్మల్ పట్టణంలోని యువకులు, పెద్దలు తమ ఇంట్లో ఏలాంటి శుభకార్యాలు జరిగినా, వృద్ధాశ్రమాలను సందర్శించి అక్కడి వారితో సంతోషాన్ని పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏక్తా సంఘం సభ్యులు సాజిద్, అమాన్, మేహిజ్‌తో పాటు అన్నదాన కార్యక్రమ నిర్వహకులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ జమదగ్ని ముని సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ,యంత్ర ప్రతిష్టాపన మహోత్సవానికి రావాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో అడవి శ్రీరాంపూర్ గౌడ సంఘం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ నెల 9వ తేదీ శనివారం రోజున జరగనున్న ఈ ప్రతిష్టాపన కార్యక్రమ వివరాలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ఆలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం నిధులను మంజూరు చేశారు.తమ విన్నపానికి సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసినందుకు గౌడ సంఘం నాయకులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,గౌడ సంఘం నాయకులు కూనూరి సత్యనారాయణ గౌడ్, గట్టు సదయ్య గౌడ్, వీరగోని సంతోష్ గౌడ్,బండి క్రాంతి కుమార్ గౌడ్,వార్డు సభ్యులు వీరగోని అంజి గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గూడు లేని నిరుపేద గిరిజనులకు అండగా నిలవండి

### మంత్రి శ్రీధర్ బాబుకు శాత్రాజ్‌పల్లి వాసుల విన్నపం

**ప్రజాపక్షం/ముత్తారం :** రెక్కాడితే గాని డొక్క నిండని పరిస్థితి మాది.. తలదాచుకుందామంటే సరైన ఇల్లు లేదు.. వర్షం వస్తే కురిసే పూరి గుడిసెలే మాకు దిక్కు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సార్ కనికరించి మాకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి అంటూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామ గిరిజనులు వేడుకుంటున్నారు.తమ దీనస్థితిని వివరిస్తూ గిరిజన కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా సరైన గృహ వసతి లేక ఇబ్బందులు పడుతున్నామని, తమకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ గృహాల పథకంలో ప్రాధాన్యత కల్పించాలని వారు కోరుతున్నారు. స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించి తమ దీనస్థితిని మంత్రి శ్రీధర్ బాబు వివరించి తమ గ్రామంలోని నిరుపేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేసి, తమ కల నెరవేర్చాలని వారు విన్నవిస్తున్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గూడు కష్టాలను తీర్చాలని శాత్రాజ్‌పల్లి గిరిజన వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భూసార పరిరక్షణతోనే లాభదాయక సాగు

### జిల్లా వ్యవసాయ అధికారి ఇ. సురేఖ

**ప్రజాపక్షం / మందమర్రి:** రైతులు భూసారాన్ని కాపాడుకుంటూ పంట మార్పిడి విధానాలు పాటించినప్పుడే సాగు లాభదాయకంగా మారుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఇ. సురేఖ స్పష్టం చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం మందమర్రి మండలం సండ్రోన్‌పల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవాల అవగాహన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. నేలలో సేంద్రియ కర్బన శాతం పెంచడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని వివరించారు.వరి తర్వాత పప్పుధాన్యాలు సాగు చేయడం వల్ల భూమికి నత్రజని అందుతుందని, ఏక పంట విధానం వీడాలని కోరారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున రైతులు సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే ఆయిల్ పామ్ సాగు రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాజేశ్వర్, మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, పశు వైద్యాధికారి తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, సర్పంచులు, కృషి సఖులు, అభ్యుదయ రైతులు, భూసార వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి




ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ లతో కలిసి కలెక్టర్ స్వీకరించి మాట్లాడారువలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్,తదితరులు ఉన్నారు.

## బక్రీద్ పండుగ నేపథ్యంలో శాంతి భద్రతలపై సమన్వయ సమావేశం

ప్రజాపక్షం/మెట్‌పల్లి : బక్రీద్ పండుగను పురస్కరించుకుని మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో సోమవారం సర్కిల్ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సీఐ సురేష్ బాబు అధ్యక్షత వహించి పండుగ సందర్భంగా శాంతిభద్రతలు, రవాణా నిర్వహణ, సామాజిక మాధ్యమాల్లో అపోహలు,వదంతుల నియంత్రణపై కీలక సూచనలు చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బక్రీద్ పండుగను ప్రశాంతంగా, సఖ్యతతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి ఎస్ఐ పబ్బా కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది, మత పెద్దలు, నాయకులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం

ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి మండలం కోనరావుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ సోకకుండా ఓఆర్ఎస్ పొడర్లు, చల్లని పానీయాలు, మజ్జిగ ప్యాకెట్లను సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉప సర్పంచ్ జక్కని పరందాములు, గ్రామ కార్యదర్శి రాణా ప్రతాప్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూలీలకు ఎండల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేస్తూ, ఉదయం వేళల్లో పనులకు హాజరై అప్రమత్తంగా పనిచేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ముదాం శ్రీనివాస్, కారోబార్ పుల్ల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధికార ప్రతినిధిగా అనవేన హరిత తిరుపతి ఎన్నిక

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశంలో ఫోరం గౌరవ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు,ఇతర సభ్యులు ఆమెను ఈ పదవికి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన ఫోరం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి, ఫోరం బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఆమె ఎన్నిక పట్ల అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు, మండల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు



ప్రజాపక్షం/పెగడపల్లి: మండలంలోని పెగడపల్లి, నంచర్ల, నందగిరి, ఎల్లాపూర్ రైతు వేదికల ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రైతు వారోత్సవాలు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రైతు వేదికలలో నిర్వహించిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ పాల్గొని రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారాన్ని కాపాడుకోవడానికి నేల ఆరోగ్య యాజమాన్యం ఎంతో ముఖ్యమని, రైతులు నానో ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ వినియోగం, సన్న వరి విత్తనాల సాగును ప్రోత్సహించడం వంటి అంశాలను వివరించారు.ముఖ్యంగా పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల భూమిలోని మిత్ర పురుగులు నశిస్తాయని, వాటిని పొలంలోనే కలియదుండడం వల్ల భూమికి సేంద్రీయ ఎరువు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు, ఏఈఓలు ఒరుగల అరుణ శ్రీనివాస్, నామ సురేందర్‌రావు, రజిత, సరోజినీ, రవీందర్, అక్షయ్, సర్పంచులు కాశెట్టి వీరేశం, మోగినపల్లి గోపాల్, చామంతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు, రైతులు ఆయా రైతు వేదికల్లో కార్యక్రమాలు సమన్వయం చేశారు.

## ధాన్య కొనుగోలు కేంద్రం పునరుద్ధరణ



ప్రజాపక్షం/పెగడపల్లి : మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామంలో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ ఐతరవేణి లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో అనివార్య కారణాల వల్ల రద్దయిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంతో రైతులు పడుతున్న అవస్థలను గమనించినట్లు తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో, రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని పునఃప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు రైతులందరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనివాస్, రైతు సంఘం అధ్యక్షులు రాచకొండ తిరుపతి, పీఏసీఎస్ సీఈవో తడకమల్ల గోపాల్ రెడ్డి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## డిఎన్ఏ టెస్టులో నిజం తేలినా.. దక్కని ఆదరణ



ప్రజాపక్షం/ముత్తారం : పదేళ్ల క్రితం పెళ్లయింది. మనస్పర్థలతో విడిపోయారు. కానీ తన బిడ్డకు తండ్రి అతడేనని కోర్టు ద్వారా నిరూపించుకుంది. తీరా న్యాయస్థానం ఆదేశాలతో భర్త ఇంటికి వస్తే, మెట్టినింటి వారు అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకోవడంతో ఓ మహిళ తన చిన్నారితో కలిసి చెట్టు కింద దీనస్థితిలో గడుపుతోంది. వివరాల్లోకి వెళ్తే..పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని శుక్రవారం పల్లికి చెందిన గదరవేన కుమార్‌కు, శనిగొండ గ్రామానికి చెందిన లక్ష్మీ తో పదేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లయిన ఏడాదికే కుటుంబ కలహాల కారణంగా లక్ష్మి పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటికే ఆమె గర్భవతి. అయితే, ఆ బిడ్డకు తనకు సంబంధం లేదని కుమార్ నిరాకరించడమే కాకుండా, కోర్టును ఆశ్రయించాడు.

**డీఎన్ఏ టెస్టుతో వీడిన మిస్టరీ :** కోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన డీఎన్ఏ పరీక్షల్లో, ఆ బిడ్డ కుమార్‌కే జన్మించినట్లు నిర్ధారణ అయింది. దీంతో బాధితురాలు లక్ష్మి తన భర్తతో కలిసి ఉండవచ్చని కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు ఉత్తర్వులతో మూడు రోజుల క్రితం లక్ష్మి తన కూతురితో కలిసి శుక్రవారంపల్లిలోని భర్త ఇంటికి చేరుకుంది. ఇంట్లోకి రానివ్వని అత్తమామలు కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ, కుమార్ కుటుంబ సభ్యులు ఆమెను ఇంట్లోకి రానివ్వకుండా అడ్డుకున్నారు. భర్త కుమార్ ప్రస్తుతం పరారీలో ఉండటంతో, చేసేదేమీ లేక లక్ష్మి తన బిడ్డతో కలిసి ఇంటి ముందున్న చెట్టు కింద కాలం వెళ్లదీస్తోంది. రెండు రోజులుగా అక్కడే ఉంటున్నా అటువైపు ఎవరూ చూడకపోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.పోలీసుల రంగప్రవేశం బాధితురాలి ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. లక్ష్మికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తనను, తన బిడ్డను భర్త దగ్గరకు చేర్చి న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటోంది.

## డిజిటల్ ఎన్యూమరేషన్‌పై బ్యాచ్ -2 శిక్షణ



ప్రజాపక్షం/కొడిమ్యాల: సెన్సస్–2027 కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బ్యాచ్–2 శిక్షణ మండలం పూడూర్ గ్రామంలోని జెడ్పి హైస్కూల్లో నిర్వహించారు.ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ ఎన్యూమరేషన్ విధానంపై ప్రాక్టికల్, డెమో శిక్షణ ఇచ్చారు.గృహాల వివరాల నమోదు,రియల్‌టైమ్ డేటా ఎంట్రీ, సాంకేతిక సమస్యల పరిష్కారంపై వివరించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ఖచ్చితమైన డేటా సేకరణతో సెన్సస్‌ను విజయవంతం చేయాలని తహసీల్దార్ నరేష్, ఛార్జ్ అధికారి సూచించారు.

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

ప్రజాపక్షం/మల్లాపూర్: మండలంలోని కొత్త దామరాజు పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఏగ్యారపు లింబాద్రి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. గణతంత్ర వేడుకల్లో ఇచ్చిన హామీ మేరకు పాఠశాల టాపర్ గా నిలిచిన పోలాస ధరణికి తన నెల వేతనాన్ని కానుకగా అందజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత‌గా చదువుల్లో రాణించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బద్దం నరసారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు ఎగ్యారపు రాకేష్, బద్దం వెంకట్ రెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి,నిగా రవి ,సంతోష్,గంగా రాజం,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాపక్షం/మల్లాపూర్: వేంపల్లి గ్రామపంచాయతీ లో 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయని విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన గుగ్గిలవత్ శ్రీనివాస్ నాయక్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కుటుంబ సభ్యుల పేర్లతో 13,30,765 రూపాయల ప్రజాధనం బోగస్ బిల్లులు జతపరిచి అవినీతికి పాల్పడ్డారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఇలా దుర్వినియోగమైన నిధులతో పాలకవర్గ సభ్యులు, గోవా విహారయాత్రకు వెళ్లారని, ఎలాంటి పాలకవరాన భ్యుల తీర్మానాలు లేకుండానే నిధులను దుర్వినియోగం చేశారని తక్షణమే విచారణ చేపట్టాలని వినతి పత్రంలో కోరారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

ప్రజాపక్షం/మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని పద్మాక్షి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన లహరిక అనే మహిళకు అత్యవసర చికిత్స కోసం ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో కుటుంబ సభ్యులు జనహితం స్వచ్ఛంద సంస్థకు చెందిన జేడీ సుమన్, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు.వారి సమాచారం మేరకు మెట్‌పల్లిలోని వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత గోపీనవేణి గంగాధర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. గంగాధర్ ప్రతి మూడు నెలలకు ఒకసారి అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ ఇప్పటివరకు 42 సార్లు రక్తం,ప్లేట్లెట్స్ దానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు.అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన గంగాధర్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,పద్మాక్షి హాస్పిటల్ వైద్యులు, జనహితం ప్రతినిధులు,స్నేహితులు అభినందించారు.

# అధ్వానంగా రోడ్లు



ప్రజాపక్షం/ తలమడుగు: మండలంలోని ఝరి నుంచి బరంపూర్ వెళ్లే రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు చుక్కలు చూపుతోంది. రోడ్డు అధ్వానంగా ఉండటంతో ఝరి, పున్నగూడ, చెర్లపల్లి, టొక్కిగూడ గ్రామస్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్లి(కే), రత్నపూర్ గ్రామాలకు గతంలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినప్పటికి పనులు ప్రారంభించకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి నరకప్రాయంగా మారుతోందని, అధికారులకు విన్నవించినా స్పందన లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నూతన రహదారి నిర్మించాలని కోరుతున్నారు.

# 79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



ప్రజాపక్షం/మావల: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 79 డ్రంక్ అండ్ డ్రైవ్, 61నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసులు నమోదయ్యాయి. మొత్తం 1558 వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్పీ సూచించారు. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



ప్రజాపక్షం/మావల : ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బోరంచు శ్రీకాంత్ రెడ్డిని డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ.. రైతు బిడ్డ అయిన శ్రీకాంత్ రెడ్డికి చైర్మన్‌గా అవకాశం రావడం సంతోషకరమన్నారు. మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థను అరికట్టి రైతులకు న్యాయం జరిగేలా పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోటేష్, వసంత్ రావు, నారాయణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ముస్తఫా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యం

## మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడమే శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు లక్ష్యమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. సోమవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో బండి సబిత సురేష్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం 29వ డివిజన్‌లోని చింతల పద్మ లబ్ధిదారు ఇంటి గృహప్రవేశానికి కూడా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అడుగులు వేస్తున్నారని అన్నారు. ఆయనకున్న విజన్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ఎవరు ఇంత వరకు చేయని అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు నిదర్శనం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయని భవిష్యత్‌లో కూడా నిరుపేద అర్హులైన ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు వర్తించేలా కార్పొరేటర్లు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో 46వ డివిజన్ కార్పొరేటర్ పెంట రజిత, 45వ డివిజన్ కార్పొరేటర్ దోమల సునీత, 29వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్, కోఆప్షన్ సభ్యురాలు కొండ పద్మ, మాజీ కౌన్సిలర్ దోమల రమేష్, హౌజింగ్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతి అయిన మొక్కజొన్నను పరిశీలన



ప్రజాపక్షం / బోథ్ : బోథ్ మండలం కన్గుట్ట గ్రామంలో సోమవారం మొక్కజొన్న మరియు జొన్న పంట 100 ఎకరాలు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్గం అవడంతో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించి రైతులను పరామర్శించిన రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఈ సందర్భంగా. డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంట అగ్ని పాలవడం దురదృష్టకరమని నిన్న సమయస్ఫూర్తితో స్పందించి మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసిన గ్రామస్తులను అభినందించారు. పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని ఈ సంఘటన పై ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం తరపున జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతులకు ధైర్యాన్ని ఇవ్వడానికి తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి గారిని పంపించిదని పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. రైతులకు నష్టపరిహారం అందించడానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు స్పందించిన పాపాన లేదని కాబట్టి వారి కల్లిబొల్లి మాటలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడె గజేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆసీఫ్ ఖాన్, నిర్మల్ కాంగ్రెస్ న్యాయవాది మల్లారెడ్డి, బోథ్ ఆత్మ కమిటి చైర్మెన్‌రాజు యాదవ్, బోథ్‌మాజీ మార్కెట్ చైర్మెన్ మల్లెపూల సత్యనారాయణ ఆత్మ కమిటీ డైరెక్టర్ నారాయణ, ఇచ్చోడ మార్కెట్ చైర్మెన్ కుంట సత్యవతి కోటేష్, జిల్లా కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షులు బుర్గుల మల్లేష్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు లోలపు పోశెట్టి, కాంగ్రెస్ సర్పంచ్‌లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి

## కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో గల వరి ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రైతులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యం తూకం వేసి, వెంటనే వరి ధాన్యాన్ని తరలించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడీ క్లీనింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు తమ ధాన్యాన్ని శుభ్రపర్చి మా త్రమే తూకానికి ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని వివరించారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీ రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసీల్దార్ విజయ కాంతారావు, ఎంపిడిఓ లక్ష్మీ కాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ బౌద్ధ మహా సభ స్థాపన దినోత్సవం

ప్రజాపక్షం / వాంకిడి: భారతీయ బౌద్ధ మహా సభ 71వ స్థాపన దినోత్సవాన్ని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహల్కర్ మాట్లాడుతూ 1955 మే 4న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతీయ బౌద్ధ మహా సభను సామాజిక సేవా సంస్థగా ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో అంటరానితనాన్ని ఎదుర్కొంటున్న వర్గాలకు గౌరవప్రదమైన జీవితం కల్పించాలనే లక్ష్యంతో అంబేద్కర్ ఈ సంస్థను స్థాపించారని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, భారతీయ బౌద్ధ మహా సభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి ప్రతాప్, నాయకులు ఉప్రే, ప్రకాష్, నూతన్, ప్రసాద్ పాల్గొన్నారు.

# జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం / నిర్మల్, సారంగాపూర్ : నిర్మల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుల్లో జొన్న కొనుగోలు కేంద్రాలను బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కనీస మద్దతు ధర క్వింటాలుకి రూ. 3699 ఉందని , ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను అమ్మకానికి వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులని అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. అకాల వర్షాలు, ఈదురుగాలులతో ఒక వైపు చేతికొచ్చిన పంట నష్ట విటిల్లితే, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసి, ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. పంట నాణ్యతను పక్కనపెట్టి అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు అభ్యర్థుల ఎంపిక

## ఎంపిడిఒ వెంకట సాయి రెడ్డి

ప్రజాపక్షం / హాజీపూర్: ఎస్‌సి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వెంకట సాయి రెడ్డి మాట్లాడుతూ హాజీపూర్ మండలంలోని రెండు బ్యాంకులకు గాను 11 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ యూనిట్ల కోసం 92 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. సంబంధిత బ్యాంకు మేనేజర్లతో కలిసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ ఇంటర్వ్యూలు చేపట్టినట్లు వెల్లడించారు. పారదర్శక పద్ధతిలో ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి సుమన్, ఏపీవో మల్లయ్య, ఎపిఎం వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా పంటలు కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల నియోజకవర్గంలో రైతులు కష్టపడి పండించిన వరి, మొక్కజొన్న పంటలను ఎలాంటి తరుగు, షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు కలెక్టర్‌ను కలిసి రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గంలో రైతన్నలు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ప్రభుత్వం తరుగు పేరిట కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతుల కళ్లాలోని పంటలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, మాజీ ఎఎంసి చైర్మన్ సందెల వెంకటేష్, నాయకులు శ్రీనివాస్, మెరుగు పవన్‌కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదల కోసం పెరుగన్నం పంపిణీ

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల పట్టణంలో వేసవి సందర్భంగా నిరుపేద కోసమే నడిపెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దివాకరన్న పెరుగన్నంను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు సోమవారం నిర్వాహకుడు నాల్గవ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఐబి చౌరస్తాలో గత నాలుగు రోజులుగా ఈ పెరుగన్నంను బిఆర్‌ఎస్ నాయకులు వేసవి సందర్భంగా పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు చెవుల వాసు, రాచర్ల రాజ్‌కుమార్, కామెర అరుణ్, ఆకునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు

## మే 7 వరకు అవగాహన కార్యక్రమాలు

### ఎస్ఇ సుభాష్ జాదవ్

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** గృహ వినియోగదారులు, ముఖ్యంగా రైతు సోదరులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుభాష్ జాదవ్ స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాద రహిత సమాజమే లక్ష్యంగా మే 1 నుండి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో వాల్ పోస్టర్లు కరపత్రాల ద్వారా గ్రామాలు, కాలనీల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న సమయంలో తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు, స్విచ్ బోర్డులను తాకరాదని ఎస్ఇ హెచ్చరించారు. ఎక్కడైన విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, స్వయంగా వాటిని ముట్టుకోవద్దని కోరారు. ఇళ్ళలో బట్టలు ఆరవేసేందుకు ఇనుప తీగలకు బదులు ప్లాస్టిక్ దండెలను వాడటం సురక్షితమని, ఇంటి ముందు ఉండే రేకులు, గేట్లకు విద్యుత్ వైర్లు తాకకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యవసాయ మోటార్లు, పంపు సెట్టు వాడే సమయంలో రైతులు తడి చేతులతో స్విచ్‌లు వేయకూడదని, ప్రతి మోటర్‌కు తప్పనిసరిగా నాణ్యమైన ఎర్తింగ్ ఉండాలని సుభాష్ జాదవ్ తెలిపారు. ట్రాన్స్‌పార్మర్ల వద్ద ఫ్యూజులు వేయడం, ఏబి స్విచ్‌లు ఆపరేట్ చేయడం వంటి పనులు రైతులు స్వయంగా చేయకూడదని, కేవలం లైన్‌మెన్ సహాయం మాత్రమే తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే పంట పొలాల వద్ద అడవి పందుల నివారణకు విద్యుత్ ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయడం చట్టరిత్యా నేరమని, దీనివల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇనుప కూలర్లు ఆన్‌లో ఉండగానే నీళ్ళు పోయడం, సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి మాట్లాడటం వంటి పనులు ప్రాణాపాయానికి దారితీస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ మార్కు ఉన్న విద్యుత్ పరికరాలను మాత్ర మే వాడాలని, వైరింగ్ పనులను అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ల చేతనే చేయించుకోవాలని కోరారు. ఎటువంటి విద్యుత్ అత్యసవసర పరిస్థితుల్లోనైనా 1912 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని ఎస్ఇ సూచించారు.

## ఎస్‌పి జానకి షర్మిలను కలిసిన నూతన డిఎస్‌పి

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్.పి. పి.శ్రీనివాస్ ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా ఎస్‌పి డా.జి. జానకి షర్మిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన డిఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని తెలిపారు.

## పంట మార్పిడి పాటించి.. సుస్థిర ఆదాయాన్ని పొందండి

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని చౌట్‌పల్లిలో 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. పంట మార్పిడి విధానం అనుసరించటంతో నేలలో పోషకాల సమతూల్యత నిలబడుతుంది ఒకే పంటను వరుసగా సాగు చేయటంతో నేల సారం తగ్గిపోతుందని తెలిపారు. సాధారనంగా ఒకే పంటను పదేపదే వేస్తే ఆ పంటకు అవసరమైన పోషకాలు నేలలో తగ్గిపోతాయని పంట మార్పిడితో భూసారం పెరిగి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు. పంట మార్పిడితో కలిగేముఖ్య ప్రయోజనాలు నేల సారం మెరుగుపడుతుందని, కీటకాలు, వ్యాధుల ప్రబలత తగ్గుతుంది, ఎరువుల వినియోగం తగ్గుతుంది, పంటల దిగుబడి పెరుగుతుంది, రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు.




పంట మార్పిడి పాటించటంతో నేల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా పర్యావరణానికి హానీ లేకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని రైతులు తమ భూమి పరిస్థితులు, నీటి లభ్యత మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరైన పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలి సూచించారు. కార్యక్రమంలో ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ బి.మంజుభార్గవి, మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ, సర్పంచ్ మహబూబ్, ఏఈఓ పద్మ రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో మెళకువలు పాటించాలి

### దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డి

**ప్రజాపక్షం / భైంసా :** వ్యవసాయంలో మెళకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డి అన్నారు. సోమవారం దేగాం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతుల కోసం ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇస్తూ, అనునిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రై తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు డబ్బాతో ప్రజావాణికి మహిళ

### కులబహిష్కరణ చేశారని ఆవేదన

**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం అనూహ్య సంఘటన నెలకొంది. మాక్లూర్ మండలం ఢీకంపల్లికి చెందిన చిన్మల నల్ల అనే మహిళ పురుగుల మందు డబ్బాతో ప్రజావాణికి రావటం కలకలం లేపింది. ప్రజావాణి సమావేశ మందిరంలోకి వెళుతున్న క్రమంలో



తనిఖీ చేసిన పోలీసులు పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకోవటంతో ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా సదరు బాధిత మహిళను వివరణ కోరగా గత కొన్ని సంవత్సరాల నుంచి తమ కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేశారని ఏ కార్యక్రమం జరిగిన కనీసం ఇంట్లో ఎవరైనా చనిపోయినా కూడా గ్రామం నుంచి ఎవరు రాకుండా కట్టడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణికి వచ్చి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తమను పట్టించుకునే వారే లేరని ఇప్పటివరకు ముగ్గురు కలక్టర్లు మారిన తమ సమస్య తీరలేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యను తీర్చాలని ఉన్నతాధికారులను కోరారు. అనంతరం పోలీసులు సదరు మహిళతో పాటు వచ్చిన ముగ్గురు మహిళలను సముదాయించి కారులో ఎక్కించుకుని పై అధికారుల వద్దకు తీసుకెళ్లారు.

## యూరియా తక్కువవేయాలి

**ప్రజాపక్షం / నందిపేట్ :** వ్యవసాయ విద్యాలయం పరిధిలోని ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూర్, వ్యవసాయ శాఖ సమన్వయంతో రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు తక్కువ యూరియా ఉపయోగించుకోవడం, అవసరమైన మేరకు మాత్రమే పంటపై రసాయన మందులు వాడడం, పంట మార్పిడి పంటలకు తగిన నీటిని అందించడం, విత్తనాలు గాని రసాయన మందులు గాని కొన్న రసీదులను భద్రపరచడం, పంట తెగుళ్ళ నివారణ వంటి విషయలపై శాస్త్రవేత్తల బృందం చర్చించారు. రైతులు పాల్గొన్నారు.



## దిలావర్‌పూర్‌లో రైతు వారోత్సవాలు

**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని సోమవారం రోజున రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంటలకు వాడే క్రిమి సంహారక మందులు, కలుపు నియంత్రణ మందులు వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలుపు నియంత్రణ మందులు అధిక మోతాదులో వాడడం వల్ల నేల సారవంతం కోల్పోవడం జరుగుతుందని అలాగే పంటలపై వాడే క్రిమి సంహారక మందులు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని లేని యెడల అనారోగ్య సమస్యలు రావడం జరుగుతుందని తెలిపారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకొని తగిన ఎరువులను వాడాలని ఎరువులు అధిక వినియోగం వల్ల నేల దెబ్బతినడం జరుగుతుందని తెలిపారు. రైతులు క్రిమి సంహారక మందల వినియోగం తగ్గించి సహజయంగా తయారు చేసే జీవామృతం, ఎరువులు వాడాలని తెలిపారు. రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడులు రావడానికి నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని లేని పక్షంలో నాసిరకం, విత్తనాల వల్ల దిగుబడులు రాక



పెట్టిన పెట్టుబడి నష్టపోవడం జరుగుతుందని లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేయాలని రసీదు పొందాలని తెలిపారు. రైతులు వ్యవసాయంలో యంత్రీకరణ పరికరాల వల్ల తక్కువ సమయంలో ఎక్కువ పనిచేయడం జరుగుతుందని కలుపు నియంత్రణకు పవర్ వీడర్, మందుల పిచికారికి డ్రోన్ వాడడం వల్ల సమయం ఆదా అవుతుందని తెలిపారు. రైతులు యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులకు బదులుగా నానో యూరియా, నానో డిఏపి వాడాలని శాస్త్రీయ పద్దతిలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులను శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనీల్ కుమార్, ఏఓలు, రైతులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతరలో నేడు బండ్లు బోనాలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామంలో ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 3వ తేదీ నుండి కొనసాగుతున్నాయి. ప్రతీ యేడు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నేడు మంగళవారం అమ్మవారికి బండ్లు బోనాలు, రాత్రి అచ్చంపేట్ వారిచే భాగవతం, ఈనెల 6న బుధవారం కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆఖరి కుస్తీ విజేతకు 3500ల నగుద బహుమతి ఉంటుందనిరాత్రి 9 గం.లకు రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లిఖార్జున్, ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి యం.బలరాం, మాగి సర్పంచు మణెమ్మ, తదితరులందరి సహాయ సహకారాలతో ఎల్లమ్మ జాతరను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని ధర్శించుకుని ఆమె కృపాకటాక్షాలు పొందాలని ఆలయ అధ్యక్షుడు బంగ్ల ప్రవీణ్‌కుమార్ కోరారు.

## రేపు నిర్మల్ జిల్లాలో మెగా జాబ్‌మేళా

### కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడి

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ''ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక '' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 6వ తేదీన జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదిలాబాద్‌లోని కె.ఆర్.కె. కాలనీలో గల మైనారిటీ గురుకుల ప్రాంగణంలో ఈ ఉద్యోగ మేళా నిర్వహించబడుతుందని , నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఐటి, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్, ఫార్మా, రిటైల్, బ్యాంకింగ్ ఫైనాన్స్, మార్కెటింగ్ మరియు సేవా రంగాలకు చెందిన పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. 10వ తరగతి నుండి పిజి వరకు, అలాగే ఐటిఐ, డిప్లొమా, బిటెక్, ఎంబిఏ వంటి వివిధ రకాల విద్యార్హతలు కలిగిన యువతీ యువకులందరికి వారి అర్హతలకు తగ్గట్టుగా అనేక ఉద్యోగ అవకాశాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https://satg.telangana.gov.in/prajapalana/ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే సమయంలో అభ్యర్థులు తమ బయోడేటా విద్యార్థల దృవపత్రాలు , ఆధార్‌కార్డు మరియు గతంలో ఎక్కడైనా పనిచేసిన అనుభవం ఉంటే ఆ పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఇతర సందేహాల కోసం నిర్మల్ డివైఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డిని 9346655441 నెంబర్‌లో సంప్రదించవచ్చని కలెక్టర్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## పవార్ రామారావు పటేల్ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధి



**ప్రజాపక్షం / భైంసా :** ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం భైంసా మండలంలోని ఇలేగాం గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమ్మతులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సిరాల ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేయించి, స్వల్పకాలంలోనే పునర్నిర్మించి సాగునీటిని అందించారన్నారు. అదే విధంగా ఇంకో చెరువు కట్ట తెగిపోతే దాన్ని నిర్మించడం జరిగిందన్నారు. దశల వారి గా గ్రామ అభివృద్ధికి నిధులు ఇస్తున్నందుకు ఎం.ఎల్.ఏ.కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ , ఇరిగేషన్ ఏ.ఇ. మనోజ్ కుమార్, నాయకులు శివాజీ పటేల్, వార్డు సభ్యులు, కొండిబా, రాజు, మాజీ ఎంపిటిసి సుభాష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.